


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 273. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.17.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## భూమి సరే..! ఫ్యాక్టరీ ఎన్నేండ్లు..?

ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి / కొణిజర్ల :అమృత్ తెలంగాణ: గోద్రెజ్ పామాయిల్ కంపెనీ పేరుతో రైతుల నుంచి తీసుకున్న 120 ఎకరాలు వెనక్కు ఇస్తారా..? లేక కంపెనీని ఏర్పాటు చేస్తారా..? అని వ్యవసాయ, ఉద్యాన శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత కంపెనీ ప్రతినిధులపై ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం భూములు కేటాయించాలని గోద్రెజ్ కంపెనీ గత 18 ఏండ్లుగా అర్జీలు పెట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు కొద్దిరోజుల ముందు కొణిజర్ల మండలం అంజనాపురం రెవెన్యూలో 120 ఎకరాలు కేటాయించింది. 2023 సెప్టెంబర్ 29న అప్పటి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఇదే స్థలంలో గోద్రెజ్ కంపెనీ పామాయిల్ ప్లాంటేషన్ అవగాహన సదస్సును ఇటీవల ఏర్పాటు చేసింది. ఈ సదస్సుకు గోద్రెజ్ కంపెనీకి కేటాయించిన మండలాలు కొణిజర్ల, ఏన్కూరు, జూలూరు పాడు, తిరుమలాయపాలెం తదితర ప్రాంతాల నుంచి రైతులు హాజరయ్యారు. దీనికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కంపెనీ ఆహ్వానించింది. ఆయన తో పాటు స్థానిక ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు. ఫ్యాక్టరీ నిర్మాణం ఇలాగే సాగదీస్తే.. భూములు వెనక్కు తీసుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి కంపెనీ ప్రతినిధులను హెచ్చరించారు.



భూముల కాజేతపై శ్రద్ధ.. ఫ్యాక్టరీ నిర్మాణంపై అశ్రద్ధ

గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ సారవంతమైన భూములపై కన్నేసింది. ప్రభుత్వ అనుమతికి మించి భూములను కాజేయాలనే యత్నాలకు పాల్పడుతోంది. భూముల కాజేతపై ఉన్న శ్రద్ధ.. ఫ్యాక్టరీ నిర్మాణంపై మాత్రం పెట్టడం లేదు. భూముల విలువ ఎకరం రూ. 50 లక్షలకు పైగా ఉంటే నాడు అసైన్డ్ భూముల కు రూ. 20లక్షల వరకు ఇచ్చి చేతు లు దులుపుకుంది. తొలుత రూ. 12 లక్షల వరకే పరిహార మనడంతో రైతులు ఆందోళనలు చేశారు. పట్టా భూములను సైతం అదే రీతిలో లాక్కోవా లనే 'కార్పొరేట్' కుటిల యత్నాలకు దిగుతోం ది. అధికా రికంగా కేటాయించిన దాని కన్నా అదనంగా భూమిని కాజేసేందుకు పూనుకుంటోంది.

ఇంకా ఇంకా కావాలి..

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ సర్వేనంబర్ 111లో 120ఎకరాల భూమి ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ కంపెనీ కోసం కేటా యించింది. మొన్న టి అసెం బ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు 2023 సెప్టెంబర్ 29న మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు ఆగమేఘాల మీద ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ కోసం భూమి పూజ చేశారు. అక్కడే గోద్రెజ్ కంపెనీ సమా ధాన్ కేంద్రం (కార్యాలయం) వద్ద శిలాఫలకాన్ని సైతం ఆవిష్కరించారు. ప్రస్తుతం ఆ శిలా ఫలకం మాత్రం అక్కడ కని పించడం లేదు. నాడు కేటాయించిన 120 ఎకరాల అస్సైన్డ్ భూమి పక్కనే ఉన్న 60 ఎకరాల పట్టా భూములు సైతం లాక్కోవాలని గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన దానికన్నా అదనం గా భూములు ఇవ్వాలని సంబంధిత రైతులపై ఒత్తిడి తెస్తో ంది. ప్రభుత్వం సైతం ఆ భూమి కోసం నోటిఫికేషన్ విడు దల చేయడంతో సంబంధిత 30 మందికి పైగా రైతులు కోర్టును ఆశ్రయించారు.

హైకోర్టును ఆశ్రయించిన బాధితులు

అప్పట్లో రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహిం చారు. భూములు ఇచ్చేందుకు రైతులు నిరాకరించారు. నూతన ప్రభుత్వం వచ్చాక డిసెంబర్ 28వ తేదీన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం 60 ఎకరాలు కేటా యించింది. వెంటనే రైతులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖ లు చేశారు. తిరిగి జనవరి 9న సైతం మరోమారు పిటిషన్ ఇచ్చారు. పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలు పండే సారవంతమైన భూములను ఉద్దేశపూర్వకంగా లాక్కునే యత్నానికి కంపెనీ దిగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు పంటలు పండే ఈ భూముల్లో నుంచే ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వ సైతం పారుతోంది. దాంతో పాటు దెయ్యాల వాగు, బోర్లు, బావులు నీటి వనరులుగా ఉండ టంతో పంటలు పుష్కలంగా పండుతున్నాయి. అశ్వా రావుపేటలో 50 ఎకరాల్లో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే ఇక్కడ 120 ఎకరాలు కేటాయించినా అది చాలదన్నట్టు 60 ఎకరాల భూములను కూడా లాక్కోవాలని కార్పొరేట్లు యత్నిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. దీనిపై బాధిత రైతులు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి తమ బాధను చెప్పుకున్నారు. న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

గోద్రెజ్ కంపెనీ తీరుపై రైతుల ఆగ్రహం

ఈ సదస్సులో గోద్రెజ్ కంపెనీ తీరు పై ఆయిల్‌పామ్ సాగు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలు వేసే వరకు తమ చుట్టూ తిరుగుతున్న కంపెనీ ప్రతినిధులు ఆ తర్వాత అందు బాటులో ఉండటం లేదన్నారు. ఫోన్‌లు చేసినా స్పందించటం లేదని మంత్రికి ఫిర్యా దు చేశారు. ఆయిల్ ఫెడ్ తరహాలోనే ఆఫ్ టైప్ మొక్కలు గోద్రెజ్ కంపెనీ నుంచీ వస్తున్నాయని ఆరోపిం చారు. కంపెనీ నుంచి మొక్కలు పంపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవటంలో నిర్లక్ష్యం కొనసాగు తోందని రైతులు మంత్రి దృష్టికి తెచ్చారు. రైతులకు అందుబాటులో లేకుండా ఆయిల్‌పామ్ సాగు విస్తరణ ఎలా.. అని మంత్రి ప్రశ్నించారు.

అదనపు భూములు ఎలా ఇస్తాం..

ఏటా రెండు పంటలు పండే భూములు తీసుకుంటా మంటే ఊరుకోం. అవసరానికి మించి భూములు కేటాయించమని గోద్రేజ్ కంపెనీ అడగటం, ప్రభుత్వాలు కూడా నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదు. అధికారికంగా కేటాయించిన భూమి కన్నా అదనంగా అడిగే హక్కు కంపెనీకి ఎలా ఉంటుంది. ఫ్యాక్టరీ నిర్మాణంతో రైతులకు మేలు జరుగుతుందని, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని భూములిస్తే ఇంకా లాక్కోవాలని చూడటం కంపెనీ భూ దాహార్తికి నిదర్శనం.

తాళ్లపల్లి కృష్ణ, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు

## మేడిగడ్డ బ్యారేజ్‌పైనే చర్చిద్దాం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సీఎం రేవంత్ రెడ్డి కూలిందని ఆరోపిస్తున్న మేడిగడ్డ బ్యారేజ్ పైనే చర్చిందుకు సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. దమ్ముంటే ముఖ్యమంత్రి తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన దళితబంధు సాధన సమితి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ చర్చకు రా అని సవాల్ విసిరి పారిపోయిన సీఎం మరోసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా? అని తనకు సవాల్ విసిరారని ఎద్దేవా చేశారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల చివరి మడి వరకు నీళ్లిచ్చిన నాయకులు కేసీఆర్ అని తెలిసి కూడా సీఎం అబద్ధాలాడుతున్నారని విమర్శించారు. హామీలు అమలు చేయమంటే ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తప్పుపట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాజకీయాల్లో బూతులు మాట్లాడటం తమకు ఇష్టం లేదనీ, కానీ సీఎం మాట్లాడిన భాషలో తిరిగి చెబితేనే ఆయనకు అర్థమవుతుందని వాడక తప్పడం లేదని కేటీఆర్ తెలిపారు.

దళిత బంధు నిలిపివేతపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు. దళితబంధుపై పెట్టిన ఫ్రీజింగ్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా రూ. 12 లక్షలతో దళిత బంధును ప్రారంభించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనున్నట్టు తెలిపారు. దళితుల జీవితాల్లో సమగ్ర మార్పు తీసుకురావడానికి కేసీఆర్ రూ. 10 లక్షలతో దళిత బంధును ప్రారంభించారని గుర్తుచేశారు. దానికి మరో రూ. 2 లక్షలు కలిపి రూ. 12 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ ఓట్లు వేయించుకుని మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. దేశంలో దళితబంధు, రైతుబంధు వంటి కార్యక్రమాలు చేపట్టిన దమ్మున్న నాయకులు కేసీఆర్ అని కొనియాడారు. దళితుల అభివృద్ధి కోసం కళ్యాణలక్ష్మి, గురుకులాలు, దళిత బంధు అమలు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన ప్రతి హామీని తుంగలో తొక్కి వారిని నిలువున మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను నిట్టనిలువునా మోసం చేసిందని దుయ్యబట్టారు. 100 రోజుల్లో హామీల అమలుపై నిలదీస్తే కేసులు బనాయించి బెదిరించారనీ, అయినా కాంగ్రెస్ మోసాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో దళిత బంధు సాధన సమితి నేతలు, దళిత బంధు రాక ఇబ్బందులు పడుతున్న పలువురు దళితులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దూర దృష్టి ఫలితమే కాళేశ్వరం

సూర్యాపేట : అమృత్ తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాధారం అని, ఇది కేసీఆర్ దూర దృష్టి ఫలితమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం చేయడం బాధాకరమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన, నిర్మాణం, ప్రస్తుత వినియోగం గురించి బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కరీంనగర్ నుంచి నల్లగొండ దాకా ప్రజలు కాళేశ్వరం నీళ్ల కోసం ఎదురు చూస్తున్నారని, కేసీఆర్ తెచ్చిన నీటిని ఇప్పటి ప్రభుత్వం నిలిపివేయడం వల్లే యాసంగిలో పొలాలు ఎండిపోయాయని అన్నారు. ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు ఇది అని చెప్పారు. ఒక్క బటన్ నొక్కితే 17 పంప్‌హౌసులు పని చేస్తాయని, ప్రాణహిత నదిలో నుంచి నీటిని పుష్కలంగా ఎత్తిపోసే సదుపాయాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతల ఆరోపణలు అవాస్తవమని చెప్పారు. మేడిగడ్డలో ఒకటి, రెండు ఫిల్లర్లు కుంగినా, అది గోదావరి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వచ్చిన 38 లక్షల క్యూసెక్కుల వరద



కారణంగానే జరిగినదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును మూడుసార్లు కట్టిన ఎన్డీఎస్ఏ సంస్థే కాళేశ్వరం విషయంలో రిపోర్ట్ ఇచ్చిందని, ఆ నివేదిక కేంద్రానికి కాకుండా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఇచ్చిన తీరే దురుద్దేశంతో కూడినదని విమర్శించారు. చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి చర్చలు చేస్తూ బనకచర్ల అనుమతిని ఆధారంగా పెట్టుకుని కాళేశ్వరాన్ని ఎండబెడుతున్నారని ఆరోపించారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో లక్షల ఎకరాలకు, కోదాడ నియోజకవర్గంలో 58 వేల ఎకరాలకు సాగునీరు అందుతోందని, ఇది కూలిపోయిన ప్రాజెక్టా ? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 40 లక్షల ఎకరాలకు నీటిని అందించిందని గుర్తుచేశారు. 'నీళ్లు వచ్చాయో లేదో రైతుల వద్దకే వెళ్లి తెలుసుకుందాం. దమ్ముంటే రా.. రేవంత్%ా% చిన్న సీతారాంతండాకి వెళ్లి రైతుల చేతే చెప్పిద్దాం. వాళ్ల భూములకు నీళ్లు రాకపోతే నన్ను చెప్పుతో కొట్టొచ్చు, వచ్చుంటే నిన్ను కొట్టాలి..' అని సవాల్ విసిరారు. ఇసుక దందా కోసమే గోదావరిలో నీళ్లు ఎత్తిపోయకుండా ఆపేస్తున్నారని, వేలాది లారీలు గోదావరి ఒడ్డున తిరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, రవిందర్ నాయక్, గాదరి కిషోర్, బూడిద భిక్షమయ్య గౌడ్, చెరుకుపల్లి సుధాకర్, కోటిరెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.

## బీసీల కోసం తెలంగాణ జాగృతి పోరాటం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో 25 వేల మంది బీసీలు ప్రజా ప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయ కులు, 72 కులాల ప్రతినిధులతో ఆమె సమావేశమ య్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఆ పదవుల్లో సగం అవకాశాలు మహిళలకు దక్కుతాయని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీల్లో ఉన్నాయని చెప్పారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా ఉప వర్గీకరణ చేయడమూ అంతే ముఖ్యమని కవిత అభిప్రాయపడ్డారు.



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ కేంద్రం చేయాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ క్యాబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పారు. గవర్నర్ క్యాబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని కవిత విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదమున్నదని హెచ్చరించారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే, ఉన్న రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికుందని గుర్తుచేశారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు కావాలంటే ఉప వర్గీకరణ ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవియెట్ వేయకుండా ఆర్డినెన్స్ ఇస్తే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతామని హెచ్చరించారు. దీనిపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వం ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేధిస్తోందని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రూ. 8 వేల కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## నిబంధనలు పట్టించుకోం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ విమర్శలకు తావిస్తున్నది. పలు జిల్లాల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు (డీఈవో)లు నిబంధనలు పాటించడం లేదంటూ ఉపాధ్యాయులు వాపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తుండడంతో వారు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో పది మంది విద్యార్థుల వరకు ఒక టీచర్, 11 నుంచి 60 మంది విద్యార్థుల వరకు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వం నిబంధనలను జారీ చేసింది. కానీ పలు జిల్లాల్లో డీఈవోలు మాత్రం అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నట్టు తెలుస్తున్నది. పది మంది విద్యార్థులుంటే ఒక టీచర్‌ను ఉంచుతున్నారు. అయితే పది మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులున్నా ఒక్కరే టీచర్ ఉండాలంటూ ఆదేశాలు జారీ చేయడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ఒక పాఠశాలలో 14 మంది విద్యార్థులుంటే ఒక్క టీచర్ మాత్రమే కొనసాగాలని చెప్తున్నారు. మరో బడిలో 16 విద్యార్థులున్నా ఒక టీచర్‌కు పరిమితం చేస్తున్నారు. 11 నుంచి 60 మంది విద్యార్థుల వరకు ఎంత మంది ఉన్నా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలన్న నిబంధనను డీఈవోలు పాటించడం లేదు. గతంలో 19 మంది విద్యార్థుల వరకు ఒక టీచర్ ఉండాలనే నిబంధన ఉండేది. పాత నిబంధనల ప్రకారమే ఇప్పుడు డీఈవోలు ఉపాధ్యాయుల సర్దుబాటు చేస్తుండడం గమనార్హం.




విద్యార్థులకు తీవ్రనష్టం

డీఈవోల తీరు వల్ల రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగే ప్రమాదమున్నది. ఇంకోవైపు 20 మందిలోపు ఒకే టీచర్ ఉంటే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశమున్నది. ప్రాథమిక పాఠశాలల్లో ఐదు తరగతులుంటాయి. ఒక తరగతిలో ఇద్దరు, మరో తరగతిలో ఐదుగురు, ఇంకో తరగతిలో ఆరుగురు పిల్లలు ఉండొచ్చు. ఒకటి నుంచి ఐదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే అన్ని సబ్జెక్టులనూ ఎలా బోధిస్తారన్న ప్రశ్న తల్లి దండ్రులకు వస్తున్నది.

## స్థానిక పోరుకు సన్నద్ధం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్థానిక పోరుకు రాష్ట్ర సర్కారు శరవేగంగా సన్నద్ధమవుతున్నది. రాష్ట్రంలో 5, 773 ఎంపీటీసీ స్థానాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. 566 జెడ్పీటీసీ స్థానాలను, 566 ఎంపీపీ స్థానాలను, 31 జిల్లా పరిషత్‌లను ప్రకటించింది. ఇటీవల ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన ముసాయిదాను విడుదల చేసి వచ్చిన పలు అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఫైనల్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఎన్నికల సామాగ్రి(వైట్, పింక్ పేపర్లు, కవర్లు, సీల్స్, అడ్రస్ ట్యాగ్‌లు, స్టేషనరీ, నాన్ స్టేషనరీ వస్తువులు, తదితరాలు)ని సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లు, జిల్లా పరిషత్ సీఈఓలు, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్లకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశాలు జారీ చేశారు. ముందు నుంచి చెబుతున్నట్టుగానే తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే యోచనలో రాష్ట్ర సర్కారు ఉన్నట్టు తెలుస్తోంది. ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది.

అత్యధిక స్థానాలు నల్లగొండలో..అత్యల్ప స్థానాలు ములుగులో




మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజ కవర్గం(జెడ్పీటీసీలు) స్థానాలు అత్యధికంగా ఉన్న జాబితాలో నల్లగొండ జిల్లా ముందు వరుసలో ఉంది. నల్లగొండ జిల్లాలో ఎంపీటీసీ స్థానాలు 353, జెడ్పీటీసీ స్థానాలు 33, ఎంపీపీలు 33 ఉన్నాయి. అత్యల్ప స్థానాలతో ములుగు జిల్లా చివరి స్థానంలో ఉంది. ఆ జిల్లాలో కేవలం 83 ఎంపీటీసీ, 10 జెడ్పీటీసీ, 10 ఎంపీపీ స్థానాలు మాత్రమే ఉన్నాయి. హైదరాబాద్‌తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మొత్తం అర్బన్ ప్రాంతం ఉండటంతో అక్కడ ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు లేకుండా పోయాయి. తక్కువ ఎంపీటీసీ స్థానాలున్న మండలాల్లో ఎంపీపీ, తక్కువ జెడ్పీటీసీలున్న జిల్లాల్లో జెడ్పీ చైర్మెన్ల ఎంపిక కత్తిమీద సాములా మారే అవకాశముంది.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటైన చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, చిన్నారులకు అన్ని రకాల వైద్య సేవలు మెరుగ్గా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఔట్ పేషెంట్ వార్డుల్లో చికిత్స కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కాలానుగుణ వ్యాధుల కారణంగా రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రోజువారీగా ఓపీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని మందుల గదులు, టీకా నిల్వలపై వివరాలు తెలుసుకుని, అవసరమైనన్ని మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలతో వైద్యం అందించడం జరుగుతుందని భరోసా కల్పించారు. అనంతరం ల్యాబొరేటరీ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న పరీక్షల వివరాలు తెలుసుకుని, అవసరమైన అన్ని రోగ నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రిలో పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు జీడియాట్రిక్ వార్డును పరిశీలించిన కలెక్టర్, వృద్ధులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. అవసరమైతే అదనపు సిబ్బంది నియమించి, పరిశుభ్రత, ఔషధాల లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, అవుట్‌పోస్ట్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏర్పాట్లను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భనలో ఆసుపత్రి పర్యవేక్షకుడు గోపాల్ సింగ్, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

## విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో ముందుకు వెళ్లాలి...ప్రముఖ మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్.....







పిల్లలకు మోటివేషన్స్ క్లాస్ నిర్వహించిన వాడేకర్ లక్ష్మణ్

నిర్మల్ జిల్లా భైంసా జులై 16 అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోటివేషన్ తరగతులు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రముఖ మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ గారు ముఖ్య వక్తగా మాట్లాడుతూ - "విద్యార్థులుగా మనం సమయాన్ని విలువైనదిగా భావించి, మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని దిశగా చదువుకోవాలి. మనపై మనకి నమ్మకం కలిగి ఉండాలి. క్రమశిక్షణతో జీవించి, పట్టుదలతో ముందుకు సాగితే తప్పక ఉన్నత శిఖరాలను అధిరోహించగలం" అని విలువైన సూచనలు చేశారు. ఈ తరగతిలో మరో మోటివేషన్ స్పీకర్ అనిల్ దుగ్గే గారు కూడా పాల్గొని విద్యార్థులలో తాత్కాలిక ఓటములను అధిగమించే విధానం, ఆత్మవిశ్వాసం, మరియు లక్ష్య సాధనపై స్ఫూర్తిదాయకమైన సూచనలు అందించారు. అలాగే అదే రోజు భైంసా పట్టణంలోని ప్రభుత్వ AP నగర్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వాడేకార్ లక్ష్మణ్ గారు మాట్లాడుతూ - ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ రావు గారు గత 20 సంవత్సరాలుగా ఉచితంగా దేశవ్యాప్తంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం శిక్షణ అందిస్తూ వస్తున్నారు. ఆ విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకూ ఉచితంగా ఇంపాక్ట్ తరగతులు అందిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్య స్పష్టత, సమయపాలన వంటి నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ తరగతులు ఉపయోగకరంగా నిలిచాయి.

# ఎన్‌డిఆర్‌ఎఫ్ టీం విన్యాసాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## జిల్లాలో విపత్తుల పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన.





మొక్కను నాటుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో వర్షాలు, అకాల వరదలు సంభవించిన సందర్భంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం చించోలి.బి సమీపంలోని ప్రభుత్వ మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన విపత్తు నిర్వహణ శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి వచ్చిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం సహాయక విన్యాసాలు, ప్రజలకు అవగాహన కల్పించే ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించి, బృంద సభ్యుల పనితీరును అభినందించారు. వారి వద్ద ఉన్న ఆధునిక పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో అవి ఎలా ఉపయోగపడతాయన్న అంశాలపై కలెక్టర్ అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా గోదావరి స్వర్ణ, ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, జీఎన్ఆర్ కాలనీ తదితర లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరదల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టేందుకు జిల్లా స్థాయిలో ఫ్లడ్ మాన్యువల్ తయారు చేసినట్లు పేర్కొన్నారు కడెం, ఖానాపూర్, సారంగాపూర్, దస్తురాబాద్, భైంసా మండలాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు గత 15 రోజులుగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం పనిచేస్తుందని తెలిపారు. వరదల వలన ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విపత్తు సమయంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మైనార్టీ పాఠశాల ప్రాంగణంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి,తహసీల్దార్ రాజు,ఎంపిడిఓ లక్ష్మీకాంతం, అధికారులు, పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో నిర్మల్ జిల్లా వాసీకి దక్కిన గౌరవం....

## అభినందించిన పలువురు నాయకులు



ఆమడే జనార్ధన్.. వానల్పాడ్

నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని వానల్పాడ్ జూలై 16 అమృత్ తెలంగాణ దేశవ్యాప్తంగా, భారత రాజ్యాంగం, సాధించిన ప్రగతి అమలు తీరు , భారత రత్నా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచనలు ,ప్రసంగాలపై, నిర్వహించిన పోటీ పరీక్షలు మే 5. న. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జరిగినవి. ఇట్టి పోటీ పరీక్షలో భైంసా మండలం లోని వానల్పాడ్ గ్రామానికి చెందిన అమడే జనార్ధన్ కు జాతీయ స్థాయిలో 77. వ ర్యాంక్ సాధించారు. ఇలాంటి ర్యాంక్ సాధించిన 104. ర్యాంకర్లకు ఇ నెల 27. న సన్మాన కార్యక్రమం. జాతీయ కుల విచ్ఛిత్తి సంఘం...a.c.f. సంస్థ వారి ఆధ్వర్యం లొ గుంటూరు లో తాడికొండ శ్రావణ్ కుమార్ ఎం.ఎల్.ఎ. ప్రముఖ విద్యావేత్తల చేతుల మీదుగా ఇ ర్యాంకర్లను సన్మానించడం, జరుగుతుంది. ఇలాంటి జాతీయ స్థాయిలో 77 ర్యాంక్ సాధించిన ఆమెడే జనార్ధనును, రాష్ట్ర బీసీ ఉద్యమ నేత సుంకెటపో శెట్టి, పలువురు అభినందించారు.

# నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, నకిలీ చలాన్లు సృష్టించి ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసం చేసిన నిందితులు అరెస్టు

**నకిలీ పత్రాల సృష్టిలో 4 గురి పై కేసు, ఇద్దరి అరెస్టు, రిమాండ్.**
**ఫోర్జరీ, నకిలీ పత్రాలు సృష్టించి రోడ్డును కబ్జా చేసిన నిందితుడు రంగినేని శ్రీనివాస రావు మరియు వారి కుటుంబ సభ్యులు.**
**మున్సిపాలిటీ ద్వారా ప్రభుత్వ రోడ్డుకు హౌస్ నెంబర్ తీసుకొని కబ్జా.**
**తహసిల్దార్ ఇచ్చినట్టు నకిలీ రెగ్యులైజేషన్ ఉత్తర్వుల సృష్టి.**
**డబ్బులు కట్టకున్నా, కట్టినట్టు నకిలీ చలాన్ సృష్టి.**
**ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, విచారణ.**
**వివరాలను వెల్లులించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**



రంగినేని శ్రీనివాసరావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

నిందితుల వివరాలు

1) రంగినేని శ్రీనివాస రావు s/o రంగినేని సూర్య ప్రకాష్ రావు. (అరెస్టు)
2) రంగినేని సూర్యప్రకాష్ రావు, (అరెస్టు చేయాల్సి ఉంది).
3) జలగం శ్వేత w/o జలగం అమూల్. (అరెస్టు చేయాల్సి ఉంది)
4) జలగం అమూల్.(అరెస్టు)

వివరాలలో

శాంతినగర్, ఆదిలాబాద్‌కు చెందిన ఫిర్యాదుదారు కౌటివార్ సుశీల్ (63) తాను ఎదుర్కొంటున్న ఆస్తి సంబంధిత మోసాలపై ఫిర్యాదు దాఖలు చేశారు.

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం ు

రంగినేని సూర్యప్రకాశ్ అనే వ్యక్తి తన కుమారుడు రంగినేని శ్రీనివాస్, కుమార్తె రంగినేని స్వేత మరియు అల్లుడు అముల్ జలగంతో కలిసి ప్రభుత్వ రోడ్డును అక్రమంగా ఆక్రమించి కబ్జా చేసిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అముల్ జలగం తప్పుడు విధంగా ద్వారా రోడ్డు ను కబ్జా చేసి, మున్సిపాలిటీ ద్వారా అసెస్మెంట్ తీసుకొని,డోర్ నెం. 1-1-54/5/1/A/1 శాంతినగర్‌లోని ఓపెన్ ప్లాట్‌కు సంపాదించి, దానికి పన్నులు చెల్లించినట్టుగా 24.03.2016, 24.05.2017 తేదీలలో రసీదులు చూపిస్తూ చెల్లింపుల ఆధారంగా దాన్ని తన భార్య రంగినేని స్వేతకు 01.04.2016న గిఫ్ట్ డీడ్ (2487/2016) నమోదు చేశారు. దీనిని రంగినేని సూర్యప్రకాశ్, ఎన్.బీ. శ్రీకాంత్ అటెస్టు చేశారు.

ఈ ఆధారంగా మున్సిపల్ కౌన్సిల్ వారు ఆ స్థలాన్ని రంగినేని స్వేత పేరు మీద మ్యూటేషన్ చేసి.

ఆదిలాబాద్ అర్బన్ రెవెన్యూ కార్యాలయంలో దానిని దాదాపు 22,900/- రూపాయలను చాలన్ చెల్లించినట్లు నకిలీ చాలన్ పత్రాలు సృష్టించి, తహసీల్దార్ ఇచ్చినట్లు గా 10.11.2017న పట్టా (నెం. C/1246/104) ఇచ్చినట్లు నకిలీ క్రమబద్ధీకరణ ఉత్తరువులను సృష్టించినట్లు తెలిపారు.

ఇది ప్రభుత్వ రోడ్డుకు చెందినదిగా పేర్కొంటూ, తమ పరిశ్రమకు సమీపంగా ఉన్న ఈ రోడ్డును ఆక్రమించటం వలన తాము, అలాగే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

ఇక రంగినేని శ్రీనివాస్ మరియు వారి కుటుంబ సభ్యులు కావాలనే రోడ్డును కబ్జా చేసి నకిలీ చలాన్లను సృష్టించి మున్సిపాలిటీ ద్వారా అక్రమంగా హౌస్ నెంబర్, నకిలీ క్రమబద్ధీకరణ ఉత్తరువులను సృష్టించినట్లు తీసుకొని కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం జరిగిందని తెలిపారు.

ఎలాంటి చాలన్ రుసుములు చెల్లించలేదు, చాలన్ నెంబర్ నకిలిదే, రెవెన్యూ అధికారులు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు నకిలీవి అని తేలింది. రెవెన్యూ అధికారులు నకిలీవి అని నిర్ధారించారు.

అంతిమంగా, రంగినేని సూర్యప్రకాశ్, రంగినేని శ్రీనివాస్, రంగినేని స్వేత, అముల్ జలగం కలసి పకడ్బందీగా పథకం వేసుకుని నకిలీ పత్రాలు సృష్టించి ప్రజా రోడ్డును ఆక్రమించేందుకు కుట్ర పన్నారని పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరడంతో,

విచారణ జరిపి నలుగురిపై కేసు నమోదు చేసి ఇద్దరిని ఈరోజు అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించగా 14 రోజుల జ్యూడిషియల్ కస్టడీ విధించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కీలకపాత్ర పోషించిన ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్ మరియు రూరల్ సీఐ కె ఫణిదర్ ఈ పత్రిక సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ కళాశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు నిర్వహించిన సమీక్షా సమావేశం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో మొత్తం 13 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయని, 2417 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన విద్య బోధనతో పాటు అవసరం ఉన్న కళాశాలల్లో పైకప్పుల లీకేజీలు, మరమ్మత్తులు, అదనపు మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, ఆర్. ఓ ప్లాంట్, తలుపులు, కిటికీలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు నివేదిక అందజేయాలని సూచించారు. అవసరమైన చోట ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా పనులు చేపట్టాలని, దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిపి ఓ శ్రీనివాస్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, కళాశాలల ప్రిన్సిపల్స్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఎస్ఐ గౌస్ సేవలు ఆదర్శనీయం..




భైంసా :అమృత్ తెలంగాణ: రిటైర్డ్ ఎస్ఐ గౌస్ విధి నిర్వహణలో చేపట్టిన సేవలు నేటి తరానికి ఆదర్శనీయమని జిల్లా ఎస్పి జానకి షర్మిల అన్నారు. బుధవారం భైంసా పట్టణంలోని శ్రీ బంకెట్ హాల్ లో పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. 8 సంవత్సరాలుగా భైంసా పట్టణ ఎస్ఐగా విధులు నిర్వర్తించి, పోలీస్ డిపార్టుమెంట్ కు మంచి పేరు తెచ్చారన్నారు. భార్య, భర్తలను కౌన్సిలింగ్ ఇచ్చి ఎన్నో కుటుంబ గొడవలను పరిష్కరించారన్నారు. కుల మతాలకు అతీతంగా అందరితో కలిసి ఉంటూ మంచి పేరు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించి, వృత్తి పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి గౌస్ అని ఎఎస్పి అవినాష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన గౌస్ మాట్లాడుతూ .. 42 సంవత్సరాల పాటు విధి నిర్వహణలో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కార్యక్రమంలో పట్టణ సిఐ గోపినాథ్, సిఐలు నైలుతో పాటు ఎస్ఐ లు పాల్గొన్నారు.

# బెదిరింపుల కేసులో ఒకరి అరెస్టు రిమాండ్ – ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్.

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఫిర్యాదు**
**గత సంవత్సరం ఎగ్జిబిషన్ సందర్భంగా బెదిరింపులకు పాల్పడిన నిందితుడు మానే శేఖర్.**
**ఎగ్జిబిషన్ పై హైకోర్టు నందు ఫిర్యాదు చేసి రెండు లక్షల ఇవ్వాలని బెదిరింపు.**
**రెండు లక్షలు డిమాండ్, 20వేల వసూలు.**
**విచారణలో రౌడీ షీటర్ రోహిత్ షిండే మానే శేఖర్ తో హైకోర్టు నందు పిటిషన్ దాఖలు చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిందన్నారు.**



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి బాధితుని ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ పట్టణంలో గత సంవత్సరం రామ్ లీలా మైదానం నందు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ మేనేజర్ మహమ్మద్ అబ్దుల్ వసీం బొక్కలిగూడ ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ వన్ టౌన్ లో నిందితుడు మానే శేఖర్ పై కేసు నమోదు అయిందని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు గత సంవత్సరం ఏర్పాటు చేసిన రామ్ లీలా మైదానం నందు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న సమయంలో నిందితుడు మానే శేఖర్ హైకోర్టు నందు ఫిర్యాదులు చేసి ఎగ్జిబిషన్ మూసివేస్తానని బెదిరింపులకు పాల్పడి 2 లక్షలు ఇవ్వాలని, ఇవ్వని ఎడల చంపేస్తానని బెదిరించాడని, ఇన్ని రోజులు నిందితునికి భయపడి ఫిర్యాదులు చేయలేదని వివరించారు. బాధితుని వద్దనుండి 20వేల రూపాయలను తీసుకొని మిగిలినవి ఎగ్జిబిషన్ తర్వాత ఇస్తానని చెప్పానన్నాడు. మానే శేఖర్ ను విచారించగా అతను రౌడీ షీటర్ రోహిత్ షిండే అండదండలతో బెదిరింపులకు పాల్పడ్డానని తెలిపారు అన్నారు. రౌడీ షీటర్ రోహిత్ షిండే పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో మానే శేఖర్ పై కేసు నమోదు చేసి ఈరోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, బెదిరింపులు, రౌడీయిజం గూండాయిజం జరగకుండా పోలీస్ యంత్రాంగం తగు చర్యలను చేపడుతుందని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే గెలుపు తో మొక్కు తీర్చుకున్న గ్రామస్థులు.. .

## పాయల్ అభిమానం చాటుకుని తలనీలాలు సమర్పించిన జైనథ్ మండల అడా గ్రామస్థులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఒకటి కాదు.. రెండు కాదు... మూడు సార్లు సైతం ఓటమి చవిచూసిన పట్టు వీడని విక్రమార్కుడిలా నాలుగో సారి పోటీ చేసి ఎమ్మెల్యే గా గెలుపొందిన తమ అభిమాన నేత పాయల్ శంకర్ గారి పై తన స్వగ్రామమైన జైనథ్ మండలం అడా గ్రామానికి చెందిన గ్రామస్తులు అభిమానాన్ని చాటుకున్నారు. తమ గ్రామానికి చెందిన పాయల్ శంకర్ గారు గ్రామ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. తన అభిమాన నాయకుడు ఎమ్మెల్యే గా గెలుపొందుతే శ్రీ వెంకటేశ్వర స్వామి 150 మంది దర్శించుకుని సామూహికంగా తలనీలాలను సమర్పిస్తామని గ్రామస్థులు ఎన్నికల సమయంలో మొక్కుకున్నారు. దీంతో ఎమ్మెల్యే గెలుపొందిన పాయల్ శంకర్ గారి పై ఉన్న అభిమానం తో గ్రామస్తులు తిరుపతికి వెళ్లి శ్రీ వేంకటేశ్వర స్వామికి తమ తలనీలాలను సమర్పించుకుని మొక్కు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని ఆధ్యాత్మికంగా వ్యక్త పరిచారు. గ్రామస్థులు మొక్కు చెల్లించుకుని బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కలిశారు. దీంతో గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే తన ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ తన రాజకీయ విజయంలో అడా గ్రామ ప్రజల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించగా గ్రామస్తులు, నియోజకవర్గ ప్రజల అండదండతో ఎమ్మెల్యే స్థాయికి ఎదగాలని తెలిపారు. రాజకీయాల్లోనే కాకుండా ఏ ఇతర సమస్యలోనైనా తమ గ్రామస్తులు ఎల్లవేళలా అండగా నిలిచారని, ఇది తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. తన జీవితకాలం గ్రామస్తులకు అదిలాబాద్ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు

# భైంసాలో గ్రీవెన్స్ డే – ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల ఐపిఎస్

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 13 మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# చెంచులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం: ఎమ్మెల్యే



అచ్చంపేట :అమృత్ తెలంగాణ: నల్లమలలో నివసిస్తున్న చెంచులందరికి ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం పదర మండలంలో చెంచు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని ఆదివాసి చెంచుల అందరికీ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా వారికి కావలసిన మౌలిక వసతులను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన లక్ష్యం అన్నారు. చెంచులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరా జల సౌర విద్యుత్ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు.

ఆదివాసీలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామలింగ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్, నాయకులు చిన్న చంద్రయ్య, అధికారులు ఉన్నారు.

# చేయూత వికలాంగుల పెన్షన్ దారులను ప్రభుత్వం ఆదుకోవాలి..



వనపర్తి :అమృత్ తెలంగాణ: చేయూత వికలాంగుల పెన్షన్ దారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ కోరారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసి వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు కుషా కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టైగర్ జంగయ్య మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా చేయూత పెన్షన్లు రూ. 2000 నుంచి రూ. 4000, వికలాంగుల పెన్షన్లు రూ. 4000 నుంచి రూ. 6000, కండరాల క్షీణించిన వారికి రూ. 15000 పెంచుతామని హామీ ఇచ్చారని, ఈ హామీ ఇచ్చి రెండేళ్లు కావస్తున్న ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణం అన్నారు. ఈ హామీల అమలు కోసం ఈనెల 20న జరిగే చేయూత, వికలాంగుల పెన్షన్ దారుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. వికలాంగుల చేయూత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సును జిల్లా నలువైపుల నుంచి పెన్షన్ దారుల వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచారు. ఈ సమావేశంలో వి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం కృష్ణయ్య మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసులు, నాయకులు గంధం చంద్రయ్య, గంధం లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరష రాముడు మాదిగ, విష్ణు మాదిగ, ప్రవీణ్ మాదిగ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చందాపూర్ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



వనపర్తి: అమృత్ తెలంగాణ: వనపర్తి పట్టణం నుంచి చందాపూర్ గ్రామం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణాన్ని బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. శ్రీనివాసపురం వరకు నిర్మించే సిసి రోడ్డు పనులను నాణ్యవంతంగా చేపట్టాలన్నారు. రోడ్డు వెడల్పును తగ్గించకుండా చూడాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. స్థానిక నాయకులు అధికారులతో సమన్వయమై పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులకు రాకపోకులకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ, బ్రహ్మం చారి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లకు అండదండగా ఉంటా: ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి :అమృత్ తెలంగాణ: వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని ఎం వై ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఫోటోగ్రాఫర్లకు సంఘం తరఫున అందించే రాష్ట్రస్థాయి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండదండగా ఉంటానని ఫోటోగ్రాఫర్ల సంఘానికి కావలసిన సంఘ భవన నిర్మాణాన్ని త్వరలోనే ఏర్పాటు చేసుకుందామని ఎమ్మెల్యే అన్నారు. సోనీ కంపెనీ తరఫున నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆర్థిక అభివృద్ధి: ఎమ్మెల్యే

వనపర్తి :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని, నేడు గ్రామాలలో హామీల అమలుతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఖిల్లా గణపురం మండల కేంద్రంలో ఖిల్లగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో బుధవారం ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం వద్ద నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అలనాటి వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదాతలకు మంజూరైన రాయితీ రుణాల కు సంబంధించిన పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాతలకు కావలసిన అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సింగిల్ విండో బ్యాంకుల నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గోల్డ్ లోన్, వ్యవసాయ రుణాలు, దీర్ఘకాలిక రుణాలను అందజేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, క్యామరాజు, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వెంకట్రావు, సాయిచరణ్ రెడ్డి, క్యామ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, గంజాయి



రమేష్, మనాజిపేట సతీష్, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో అందరూ భాగస్వాములు కావాలి: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: క్షయ వ్యాధి రహిత దేశంగా భారత్ ను తీర్చిదిద్దాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై రాష్ట్ర గవర్నర్ బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. సమిష్టి కృషితోనే సమగ్ర ప్రగతి కల సాకారం అవుతుందని, ఈ దిశగా ప్రభుత్వ యంత్రాంగం అధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు అన్ని వర్గాల వారు తోడ్పాటుగా నిలువాలని హితవు పలికారు.

ప్రతి ఒక్కరు తమకంటూ ఏదైనా ప్రతిభను కలిగి ఉంటారని, దానిని సమాజ ప్రగతి కోసం వినియోగించాలని, దీనిని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలని అన్నారు. సామాజిక, సాహితీ, సేవా, క్రీడా తదితర అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు, తమతమ రంగాల ద్వారా ఆయా మాధ్యమాలను ఉపయోగిస్తూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం కృషి చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన జిల్లాకు చెందిన మలావత్ పూర్ణ, గుగులోత్ సౌమ్యలను టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ లుగా వ్యవహరించాలని గవర్నర్ కోరారు. కవులు, రచయితలు తమ రచనల ద్వారా, కళాకారులు ప్రదర్శనల ద్వారా ప్రజలను టీ.బీ నిర్మూలన దిశగా చైతన్యపర్చాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం, రెడ్ క్రాస్ సొసైటీ చక్కటి సమన్వయం ఏర్పర్చుకుని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. టీబీ నిర్మూలనకై చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను అందించాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో స్థితిగతులు, భౌగోళిక స్వరూపం, ప్రాముఖ్యతల గురించి ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ దృష్టికి తెచ్చారు. క్షయ వ్యాధి నిర్మూలన చర్యలలో భాగంగా హై రిస్క్ గ్రూప్ లో ఉన్న వారందరికీ స్క్రీనింగ్, ఎక్స్ రే చేయిస్తున్నామని, టీ.బీ లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. విరివిగా ఎక్స్ రే పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, దాతల సహకారంతో టీ.బీ పేషంట్లకు పోషకాహార కిట్లను అందిస్తున్నామని అన్నారు.

టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. క్షయ నిర్మూలన కోసం విశేషంగా చేసిన కృషి వల్ల 2022-23 సంవత్సరానికి గాను జిల్లాకు గోల్డ్ మెడల్ దక్కిందని అన్నారు.

తలసేమియా బాధితులకు అవసరమైన బ్లడ్ యూనిట్లను రెడ్ క్రాస్ ద్వారా సమకూరుస్తున్నామని, వృద్ధుల కోసం రెడ్ క్రాస్, జిల్లా యంత్రాంగంల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యధిక సభ్యత్వాలు, విస్తృత సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణను గుర్తిస్తూ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి ఇప్పటికే అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు వరించాయని అన్నారు.

# ఆదిలాబాద్ లో ఉద్యోగాల పేరిట ఘరానా మోసం

ఆదిలాబాద్ టౌన్ : అమృత్ తెలంగాణ: ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుంచి డబ్బులు తీసుకోని డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కంపెనీ బోర్డు తిప్పిన ఘటన ఆదిలాబాద్ పట్టణంలో వెలుగు చూసింది. మోసపోయమని గమనించిన బాధితులు కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా కార్యాలయం మూసి ఉండటంతో తమకు న్యాయం కావాలని కోరారు.

వివరాల్లోకి వెళ్లితే ఇంద్రవెల్లి మండలం శంకర్ గూడకు చెందిన కృష్ణ అనే వ్యక్తి పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఇటీవల డిజిటల్ మెక్రో ఫైనాన్స్ పేరిట సంస్థలను ఏర్పాటు చేశారు. ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు ఆశ చూపాడు. అయితే డ్రెస్ కోడ్ కోసం రూ.20 వేలు ఇవ్వాల్సి ఉంటుందని, అది వేతనంలో జమ చేసి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇది నమ్మిన దాదాపు 300పైగా మంది 20 వేల చొప్పున అందించారు. అయితే మొదటి నెల వేతనం రాకపోయే సరికి వారు నిలదీశారు. మంగళవారం సాయంత్రం డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చారు. తీరా బుధవారం వచ్చి చూస్తే కార్యాలయానికి తాళం వేసి ఉంది. సంబంధిత వ్యక్తుల ఫోన్లు స్వీచ్ ఆఫ్ వస్తున్నాయి. దీంతో మోసపోయమని బాధితులు గమనించి తమకు న్యాయం చేయాలని కార్యాలయం ఎదుట బుధవారం బైటాయించారు.

రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని వాపోయారు. ఆదిలాబాద్ తో పాటు ఉట్నూర్, జైనూర్ లో మొత్తం మూడు బ్రాంచ్ లను ఏర్పాటు చేశారు. కాగా ఇటీవల రిమ్స్ కు ఒక కోటి రూపాయలతో పరికరాలను ఉచితంగా పంపిణీ చేస్తామని ప్రకటన కూడా చేశాడు.




సామాజిక సేవా పేరిట మోసం

ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మైక్రో ఫైనాన్స్ కంపెనీ ప్రారంభోత్సవానికి ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రముఖులు వచ్చారన్నారు. అది నమ్మి మోసం జరగదనే ధీమాతో ఉద్యోగం కోసం డబ్బులు కట్టామని అన్నారు. కృష్ణ అనే వ్యక్తి వెద్మ ఫౌండేషన్ పేరిట సామాజిక సేవా కొనసాగిస్తున్నారని తెలిసిందన్నారు. అదే నమ్మకంతో తాము డ్రెస్ కోడ్ కోసం రూ.20 వేలను చెల్లించడం జరిగిందన్నారు. తమ డబ్బులు తమకు ఇప్పించాలని కోరారు. అలాగే 20 వేల కంటే ఎక్కువ ఇస్తే మంచి పొజిషన్ ఉన్న జాబ్ ఇస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు. అలా కొందరు 20 వేలు, 25, 30 మరికొందరు 40వేలను కూడా చెల్లించరని వాపోయారు. వెంటనే తమ డబ్బులు తమకు ఇప్పించాలని ఆందోళన వ్యక్తంచేశారు.

# బ్లాక్ లింగరీలో శర్మా గాల్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది

బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల



ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది


గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి




సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com